
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




http://Epepar.telanganaveena.com | బుధవారం మే 21 2025 | సంపుటి:2 సంచి 233 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-



## పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

- ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం మాత్రమే
- కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే
- ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత

తెలంగాణవీణ,న్యూఢిల్లీ,
జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. -మిగతా 2లో



# కాళేశ్వరం కమిషన్ దూకుడు

## కేసీఆర్ తదితరులకు నోటీసులు

- విచారణలో మరింత వేగం
- జూన్ 5న విచారణకు రావాల్సిన ఆదేశం
- 6న హరీష్ రావు, 9న ఈటల హాజరుకు నోటీస్లు

తెలంగాణవీణ,హైదరాబాద్,
కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ -మిగతా 2లో



## వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

- ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ
- సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ, తెలంగాణవీణ,
వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం -మిగతా 2 లో

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలే..!

- ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!

తెలంగాణవీణ,హైదరాబాద్
తెలంగాణలో రాగల నాలుగు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ద్రోణి ప్రభావంతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాబోయే మూడురోజులు గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, -మిగతా 2 లో





## చట్టం ముందు అందరు సమానమే

- కాళేశ్వరం విచారణకు కేసీఆర్ హాజరు కావాలి
- మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్య

తెలంగాణవీణ,పెద్దపల్లి,
కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని,వివరాలు వెల్లడించాలని తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నోటీసులు ఇప్పుడే కదా ఇచ్చింది.. ఆయన వెళ్తారనే తాను అనుకుంటున్నానన్నారు. -మిగతా 2లో


## పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు

పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ



తెలంగాణవీణ,హైదరాబాద్,
నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్తా దిగొచ్చింది. -మిగతా 2లో

## తిరుమలలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం



- 42 అతిథి గృహాల పేర్లు మార్పునకు నిర్ణయం
- తిరుమల కొండల్లో పచ్చదనం పెంచేందుకు చర్యలు
- టిటిడి బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు

తెలంగాణవీణ,తిరుమల,
తిరుమలలో యాంటీ డ్రోన్ టెక్నాలజీ వాడుకోవాలని నిర్ణయించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట ఆలయాల -మిగతా 2 లో

# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

## జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే


- కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం
- భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



తెలంగాణవీణ,పెద్దపల్లి,
భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు-చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల -మిగతా 2లో

## పార్కింగ్ స్థలం చూపిస్తేనే వాహనానికి రిజిస్ట్రేషన్

- మహారాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన



తెలంగాణవీణ,మహారాష్ట్ర
మహారాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ కీలక ప్రకటన చేశారు. కొనుగోలుదారు పార్కింగ్ స్థలం చూపించకుంటే తమ వాహనానికి రిజిస్ట్రేషన్ చేయబోమని ప్రకటించారు. తాము కొన్న వాహనానికి పౌర సంస్థ కేటాయించిన పార్కింగ్ స్థలానికి సంబంధించిన -మిగతా 2 లో

# తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా

- మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి
- పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



తెలంగాణవీణ,హైదరాబాద్,
మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి -మిగతా 2లో

# కాళేశ్వరం కమిషన్ దూకుడు

(మొదటి పేజి తరువాయి)

జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగించింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా..ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

(మొదటి పేజి తరువాయి)

తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరపున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరపున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరపు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## తిరుమలలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం

(మొదటి పేజి తరువాయి)

అభివృద్ధి కోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారీకి ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశమైన ధర్మకర్తల మండలి పలు కీలక నిర్ణతీసుకుంది. సమావేశం అనంతరం ధర్మకర్త మండలి నిర్ణయాలను ఈవో శ్యామలరావు మీడియాకు వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమల కొండల్లో ఉన్న పచ్చదనాన్ని అటవీశాఖ ద్వారా 68.14 శాతం నుంచి 80శాతానికి పెంచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. అటవీ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు తితిదే రూ.4 కోట్లు ఇచ్చేందుకు పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. ఇకపోతే తితిదే ఉప ఆలయాల సమగ్ర అభివృద్ధికి కమిటీ- ఏర్పాటు చేయనున్నారు. తిరుమలలో 42 వీఐపీ అతిథి గృహాలు ఆధ్యాత్మిక పేర్లు మార్చారు. రెండు అతిథిగృహాల పేర్లు మార్చలేదు.. వాటికి తితిదేనే పేర్లు మార్చనుంది. ఆకాశగంగ, పాపవినాశం, కాలికనడక మార్గాల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు కమిటీకి అప్పగించారు. స్విమ్స్ ఆసుపత్రిలో 597 పోస్టుల భర్తీకి ఆమోదం ఇచ్చింది. ఒంటిమిట్ట ఆలయంలో నిత్య అన్నదానం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలోని బిగ్ క్యాంటీ-న్లు, జనతా క్యాంటీ-న్ల లైసెన్స్ ఫీజు నిర్ణయానికి ఆమోదం. భక్తులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. తితిదేలో పనిచేస్తున్న అన్యమతస్తులను బదిలీ చేసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు, స్వచ్ఛంద పదవీ విరమణకు చర్యలు తీసుకునేందుకు ఆమోదం ఇచ్చింది. తుళ్లూరు మండలం అనంతవరంలోని తితిదే ఆలయం అభివృద్ధికి రూ.10 కోట్లు- కేటాయించేందుకు ఆమోదం ఇచ్చింది. శ్రీవారి నామావళిని రీమిక్స్ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్స్ట్ లెవెల్ చిత్ర బృందంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ- శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు.

## తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా

(మొదటి పేజి తరువాయి)

గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నాదని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క.. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

## పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

(మొదటి పేజి తరువాయి)

ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమర్పణే సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు. దీని గురించి ఎందుకు ప్రజలకు సమాచారం ఇవ్వలేదు, ముందే హెచ్చరించి ఉంటే 26 మంది ప్రాణాలను కాపాడగలిగే వాళ్లం అని అన్నారు. ఇప్పుడు అక్కడక్కడ చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ చైనా మద్దతుతో భారతదేశాన్ని తక్కువ అంచనా వేస్తోందని అన్నారు. 26మంది పౌరులు మరణించగా, ప్రధాని మోదీ బీహార్‌లో ర్యాలీ నిర్వహించడంలో బిజీగా ఉన్నారు. రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి, ప్రధానమంత్రి కూడా హాజరు కాలేదు. మేము ఆ సమావేశాలకు దూరంగా ఉంటే, మమ్మల్ని దేశద్రోహులుగా పిలుస్తారు. కానీ మోదీ వాటిని సమావేశాలకు రాకుంటే, దానిని దేశభక్తిగా ముద్ర వేస్తారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకని ఖర్గే ప్రశ్నించారు.

## తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలే..!

(మొదటి పేజి తరువాయి)

నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది ఐఎండీ. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. అలాగే భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ వానలు పడుతాయని చెప్పింది. అలాగే, ఈ నెల 23, 24 తేదీల్లో ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ వివరించింది.

## పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు

(మొదటి పేజి తరువాయి)

తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు- ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు- వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

## చట్టం ముందు అందరు సమానమే

(మొదటి పేజి తరువాయి)

అయితే చట్టం ముందు అందరూ సమానమేనని ఆయనని చెప్పారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పెద్దపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు విలేకర్లుతో మాట్లాడుతూ.. తప్పు చేయకపోతే భయం ఎందుకు అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరంలో తనపై కేసీఆర్ పెట్టిన కేసులు ఎదుర్కొన్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన తప్పేం లేదంటూ కేసును కోర్టు కొట్టేసిందన్నారు. ఎనిమిదేళ్ల పాటు.. ఈ కేసులతో పోరాడానని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. మరోవైపు గత కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ ప్రాజెక్ట్‌లోని కొన్ని పిల్లర్లు కుంగాయి. ఈ నేపథ్యంలో దీనిని నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాస్త్రంగా మలుచుకొంది. తాము అధికారంలోకి వస్తే.. దీనిపై విచారణ జరిపిస్తామని ప్రకటించింది. ఇక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో జస్టిస్ పిసి ఘోష్ సారథ్యంలో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## పార్కింగ్ స్థలం చూపిస్తేనే వాహనానికి రిజిస్ట్రేషన్

(మొదటి పేజి తరువాయి)

సర్టిఫికెట్‌ను చూపిస్తేనే రిజిస్ట్రేషన్ ఉంటుందని స్పష్టం చేశారు. ముంబై మెట్రోపాలిటన్ రీజన్‌లో పార్కింగ్ కొరత తీవ్రంగా ఉందన్నారు. దీన్ని అధిగమించేందుకు పార్కింగ్ ప్లాజాల నిర్మాణాన్ని అనుమతించడానికి పట్టణాభివృద్ధి శాఖ కృషి చేస్తోందని మంత్రి వెల్లడించారు.మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కీలక నిర్ణయం వెలువరించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఓ కొత్త ప్రతిపాదనను అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై పార్కింగ్ స్థలం ఉన్న వారికి మాత్రమే కార్లు అమ్మాలనే నిబంధనను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పార్కింగ్ స్థలానికి సంబంధించిన ప్రూఫ్ చూపిస్తేనే వాహనానికి రిజిస్ట్రేషన్ చేస్తామని ఆ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ తాజాగా ప్రకటించారు. 'నగరంలోని పలు అపార్ట్‌మెంట్లలో నివసిస్తున్న ప్రజలకు తగిన పార్కింగ్ స్థలం లేకపోవడం వల్ల తమ కార్లను రోడ్లపై పార్క్ చేస్తున్నారు. దీనివల్ల జనాభా ఎక్కువ ఉన్న నగరాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్నాయి. ప్రయాణికులు గంటల తరబడి రోడ్లపై వేచి ఉండాల్సివస్తోంది. అంతేకాకుండా అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు అందించే అత్యవసర సేవలకు ఆటంకం కలుగుతుంది. వీటిని నివారించడానికి కార్లు కొనుగోలు చేసే వారు పార్కింగ్‌కు సంబంధించిన పత్రాలను సమర్పించాలని నిబంధన పెట్టాం' అని ఈ ఏడాది ఆరంభంలో ప్రతాప్ సర్నాయక్ ప్రకటించిన విషయం తెలిసిందే

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811



# పూంచ్‌లో పాక్ లైవ్ షెల్.. ధ్వంసం చేసిన భారత ఆర్మీ



తెలంగాణవీణ, న్యూఢిల్లీ,
సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ జమ్ము కశ్మీర్‌లో పాక్ ప్రయోగించిన ఓ లైవ్ షెల్ బయటపడింది. రోడ్డు పక్కన ఈ షెల్‌ను గుర్తించిన స్థానికులు.. అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న భారత ఆర్మీ పాక్ షెల్‌ను విజయవంతంగా ధ్వంసం చేసింది.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా చేపట్టిన విషయం తెలిసిందే. పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడులను జీర్ణించుకోలేని పాక్ తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. భారత సరిహద్దు గ్రామాలపై దాడులకు పాల్పడింది. ముఖ్యంగా జమ్ము కశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్లు, బాంబ్ షెల్స్‌ను ప్రయోగించింది. అప్రమత్తమైన సైన్యం సరిహద్దు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించింది. అయితే, ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో ప్రజలు తమ గ్రామాలకు చేరుకున్నారు. ఈ క్రమంలో పూంచ్ వద్ద రోడ్డు పక్కన పాక్ ప్రయోగించిన లైవ్ షెల్‌ను గుర్తించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన భద్రతా దళాలు దాన్ని పేల్చేశాయి. పాక్ చర్యలకు పూంచ్ ప్రాంత ప్రజలు ఎక్కువగా ప్రభావితమయ్యారు. అక్కడ 25 మంది ప్రాణాలు కోల్పోయారు.

# సిఎం రేవంత్‌తో నష్యా కాన్సుల్ జనరల్ భేటీ



తెలంగాణవీణ, హైదరాబాద్,
జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ శ్రీ వాలెరీ ఖోడ్జాయేవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగానలో చేపట్టిన అభివృద్ధి పనులను, పెట్టుబలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫ్యూచటర్ సిటీతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం.

# పాక్ ఆర్మీ చీఫ్‌కు ప్రమోషన్

## ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి



తెలంగాణవీణ, ఇస్లామాబాద్‌మే
భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ దాయాది దేశం పాకకలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అక్కడి సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిం మునీర్‌కు ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చింది. దేశంలో అత్యున్నత సైనిక హోదా కలిగిన 'ఫీల్డ్ మార్షల్'గా నియమించేందుకు అక్కడి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిసింది. ఇటీ-వల భారత్-పాకిస్థాన్‌ల మధ్య చోటు-చేసుకున్న ఘర్షణలో ఆసిం మునీర్ కీలక పాత్ర వహించినట్లు- దాయాది దేశం భావిస్తోందట. ఇందులో తామే పైచేయి సాధించినట్లు- చెబుతున్నట్లు- సమాచారం. ఇలా వారి సాయుధ బలగాలను ముందుండి నడిపించినందుకే ఆర్మీ చీఫ్‌కు తాజా ప్రమోషన్ కట్టబెట్టినట్లు- స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాక్‌లోని ఉగ్ర, సైనిక స్థావరాలను తీవ్రంగా ధ్వంసం చేసిన విషయం తెలిసిందే.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# జ్యోతి మల్హోత్రాపై ప్రశ్నల వర్షం..

## -వెలుగులోకి కీలక విషయాలు



తెలంగాణవీణ, న్యూఢిల్లీ,
గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పాకిస్థానీ ఏజెంట్లతో ఆమె క్రమం తప్పకుండా సంప్రదింపులు జరిపిందని, వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. తమ కస్టడీలో ఉన్న జ్యోతిపై దర్యాప్తు అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో సంబంధాలు, అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీ గురించి ఎన్‌ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో లోతుగా ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. జ్యోతి పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్ పర్యటనలపై కూడా ఆరాతీస్తున్నారు. ఈ విషయాన్ని హిసార్ ఎస్పీ శశాంక్ కుమార్ సవాన్ వెల్లడించారు. అంతేకాదు పాకిస్థాన్ - ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు వరకు ఆమె సంబంధాలను ఏర్పరచుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీలో పాక్ రాయబారి డానిష్‌తో సంబంధాలపై ఆమె బుకాయించినట్లు తెలిసింది. సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రా ను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. పాకిస్థాన్ ఐఎస్‌ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు తెలిసింది.

**ఉగ్రదాడికి ముందు పహల్గాంకు!**

ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె పహల్గాంకు వెళ్లినట్టు తేలింది. అక్కడ తీసిన వీడియోలను పాక్‌లోని ఐఎస్ఐ అధికారులకు ఆమె చేరవేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే ఉగ్రదాడికి కొన్ని రోజుల ముందు పాకిస్థాన్‌కి కూడా జ్యోతి ప్రయాణించినట్లు హిసర్ పోలీసులు వెల్లడించారు. ఓ పాకిస్థానీ పౌరుడితో తరచూ సంప్రదింపులు జరిపిన జ్యోతి ఐఎస్ఐకి అస్త్రంగా మారిపోయిందని హిసర్ ఎస్పీ

# కుట్రపూరితంగా నోటీసులు


## కేసీఆర్‌కు నోటీసులపై కవిత



తెలంగాణవీణ, హైదరాబాద్
తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ-సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మరోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ-సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-నాట్లు- ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ-సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ-సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

# భారత మామిడి ఎగుమతులపై ఆంక్షలు

## -డాక్యుమెంటేషన్ లోపాలతో తిరస్కరణ
## -భారీగా నష్టపోనున్న ఎగుమతిదారులు



తెలంగాణవీణ, న్యూఢిల్లీ,
భారత మామిడి ఎగుమతులపై అమెరికా వ్యవహరిస్తున్న తీరు కారణంగా భారీగా నష్టాలు కలుగబోతున్నాయి. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడి పండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడిపండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికాలోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలోనే మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. అమెరికా.. భారత్‌కు ప్రధాన దిగుమతిదారుగా ఉన్నది. ఇంత పెద్ద మొత్తంలో భారత్ నుంచి ఎగుమతి అయిన మామిడిపండ్లను సరైన డాక్యుమెంటేషన్ లేదనే కారణంతో అమెరికా తిరస్కరించటం చర్చనీయాంశంగా మారింది. అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల అంటే రూ.4.27 కోట్ల నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ పక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ పక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్ల తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ పక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్టు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదని అమెరికా వ్యవసాయ విభాగం స్పష్టం చేసినట్టు వ్యాపారులు తెలిపారు. ముంబయిలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో యుఎస్‌డిఏ ప్రతినిధి పర్యవేక్షణలో ఈ పక్రియ జరుగుతుందని వారు అన్నారు. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పిపిక్యూ203 ఫారమ్‌ను ఆ ప్రతినిధే ధ్రువీకరించాలి. ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేము నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని అమెరికా అధికారులు చెప్తున్నదానిలో వాస్తవం లేదని ఒక వ్యాపారి తెలిపాడు. పక్రియ పూర్తయ్యాకే పిపిక్యూ203 ఫారమ్ ఇచ్చారనీ, యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారమ్ లేకుండా ముంబయి ఎయిర్‌పోర్టులో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించటానికి కూడా అనుమతించరని వివరించాడు.

## సంపాదకీయం

# ట్రంప్ తీరుతో ఆర్థికరంగంపై ప్రభావం !

దేశీయంగా వృద్ధి తగ్గడం మారకంపై తీవ్రంగా పడుతోంది. అయమెనికా దూకుడు విధానాలు, భారత్ లక్ష్యంగా విపరీతంగా టారిఫ్‌లు విధించడంతో అంతర్‌ఆజతీయంగా భారత్ మార్కెట్లు కూడా ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాయి. మనెగుమతలుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఈ క్రమంలో అమెరికా తీరు భారత్కు పరీక్షా మారింది. చైనా ఎదురుదాడితో కొంత మేరకు దిగి వచ్చిన ట్రంప్ భారత్ విషయంలో మంకుపట్టుతో ఉన్నారు. మరీ ముఖ్యంగా ఇటీవలి పాక్‌తో కాల్పుల తరవాత ట్రంప్ తీరులో మార్పు మరీ విపరీతంగా ఉంది. రోణ రంగంలో భారత్ ఆధిపత్యాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. భారత్‌ను ఇరుకున పెట్టే చర్యలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్‌తో సంబంధాలు, వాణిజ్యం విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలను కలిగిస్తున్నది. అమెరికాకు రెండోసారి అధ్యక్షుడు అయినప్పటి నుంచి పలు వ్యతిరేక నిర్ణయాలు ప్రకటిస్తున్నారు. ట్రేడ్ టారిఫ్‌లు, ఇటీవల భారత్‌-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులలో ఆయన వ్యవహరించిన తీరు, కాశ్మీర్ విషయంలో మధ్యవర్తిత్వంపై ప్రతిపాదన తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసింది. అరబ్ దేశాల పర్యటనలో ఉన్న ట్రంప్.. విదేశీ గడ్డపై మాట్లాడుతూ భారత్‌లో యాపిల్ కంపెనీ కార్యకలాపాలపై అసంతృప్తి వెళ్లగక్కిన తీరు కూడా ఆందోళనను, అనుమానాలను రేకెత్తించింది. ఈ క్రమంలో రోజురోజుకు రూపాయి విలువ పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. మన ఆర్థిక వ్యవస్థ బలంగా లేదనడానికి ఇంతకన్నానిదర్శనం అక్కర్లేదు. గత కొన్ని మాసాలుగా రూపాయి పతనం వల్ల దిగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అలాగే విదేశీ మారక నిల్వలపై కూడా ప్రభావం పడుతోంది. రూపాయిని నిలబెట్టే చర్యలేవీ ప్రభుత్వం తీసుకోవడం లేదు. దీంతో ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరిగి, పేదలకు శరాఘాతంగా పరిణమిస్తోంది. డాలర్‌కు రూ.85.50 మధ్య మారకపు రేటు కొనసాగుతోంది. తాజాగా 86కు చేరువలో ఉంది. రిజర్వుబ్యాంక్ దగ్గర ఉన్న విదేశీ మారక నిల్వలను మార్కెట్ లోకి అదనంగా విడుదల చేసినప్పటికీ, రూపాయి విలువ పతనం ఆగడంలేదు. ఇబ్బడిముబ్బడిగా దిగుమతులు కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. అలాగే జిఎస్టీ పోటుతో దేశీయంగా ధరలు విపరీతంగా పెరుగుతూ పోతున్నాయి. దీనిని తగ్గించాలన్న డిమాండ్‌ను పట్టించు కోవడం లేదు. ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచే చర్యలేవీ చేయడం లేదు. రూపాయి విలువ డాలర్÷-తో పోల్చుకున్నప్పుడు అతి తక్కువకు పడిపోయింది. విదేశీ మారకద్రవ్యాన్ని వివిధ కరెన్సీలలో దాచుకుంటారు. ఆ విధంగా కొంత యూరోల రూపంలో దాచినది ఉంది. యూరో విలువ కూడా డాలర్ తో పోల్చినప్పుడు తగ్గింది. ఆ విధంగా కూడా మన విదేశీ కరెన్సీ నిల్వల విలువ డాలర్‌తో పోల్చి నప్పుడు తగ్గింది. రూపాయి విలువ పడిపోకుండా నిలబెట్టడానికి ఆర్‌బిఐ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. అయినా కూడా రూపాయి విలువ పడిపోతోంది. రూపాయి విలువ పడిపోవడం అనేది సామాన్యులకు భారంగా మారింది. దేశీయంగా కఠినచర్యలు తీసుకుంటే ఈ దుస్థితిరాదు. రూపాయి విలువ పడిపోవడం కారణంగా పెట్రో దిగుమతులకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. దాని వలన పెట్రోలు డీజిల, వంటగ్యాస్ ధరలు మరింత పెరుగుతున్నాయి. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఈ ద్రవ్యోల్బణం విదేశీ మార్కెట్‌లో రూపాయి విలువ మరింత పడిపోడానికి దారి తీస్తుంది. ఆ విధంగా ద్రవ్యోల్బణం కారణంగా రూపాయి విలువ పతనం అన్న చక్ర భ్రమణం సాగుతోంది. రూపాయి విలువ పడిపోవడం కారణంగా మన దిగుమతులు మరింత ప్రియం అవుతున్నాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడమనే ప్రహసనం చివరికు ప్రజల కొనుగోలు శక్తిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విదేశీ విద్య మరింత భారం అవుతోంది. విదేశీ ప్రయాణాలు కూడా భారంగా మారుతున్నాయి. మొత్తంగా రూపాయి విలువ పడిపోవడం అనేది ప్రజల మీద మరింత పెద్ద దాడిగా పరిణమిస్తుంది. ఒకవేళ ఏదైనా తాత్కాలిక పరిణామం కారణంగా రూపాయి విలువ పడిపోతే, తిరిగి కొద్దికాలంలోనే మళ్ళీ కోలుకుని పెరిగే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం రూపాయి విలువ పతనానికి కారణాలు వ్యవస్థీకృతమైనవిగా భావించాలి. విదేశీ చెల్లింపుల లోటు పెరిగిపోడానికి కారణం విదేశీ వ్యాపారంలో ఎగుమతులకన్నా దిగుమతుల విలువ ఎక్కువగా ఉండడం అని గుర్తించాలి. మన ఎగుమతులు పెరుగుతున్న వేగంతో పోల్చినప్పుడు దిగుమ మరోవైపు దిగుతులు ఇంకా వేగంగా పెరిగి పోతున్నాయి. అయితే దీనిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం తప్ప రూపాయి బలోపేతనాకి తీసుకుంటున్న చర్యలు కానరావడం లేదు. గత ఆర్థిక సంవత్సరం 2024-25 జనవరి-మార్చి త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి 6.9 శాతంగా నమోదు కావొచ్చని ఇక్రా అంచనా వేసింది. 2024-25 మొత్తం మీద వృద్ధి 6.3 శాతంగా ఉండనుందని పేర్కొంది. ఫిబ్రవరిలో జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) అంచనా వేసిన 6.5 శాతం కంటే ఇది తక్కువ. జూన్, సెప్టెంబరు, డిసెంబరు త్రైమాసికాల్లో వృద్ధి వరుసగా 6.5 శాతం, 5.6 శాతం, 6.2 శాతంగా నమోదైంది. 2024-25లో ఎన్ఎస్ఓ వృద్ధి అంచనా 6.5 శాతాన్ని అందుకోవాలంటే, నాలుగో త్రైమాసికంలో 7.6 శాతం వృద్ధిని సాధించాల్సి ఉంది. మే 30న 2024-25 నాలుగో త్రైమాసికంతో పాటు-పూర్తి ఆర్థిక సంవత్సరానికి జీడీపీ గణాంకాలను ఎన్ఎస్ఓ ప్రకటించనుంది.

# రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

**-హార్డ్ డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం**
**-మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం**
**-ఎలాంటి ఫైళ్లు మాయం కాలేదని పోలసుల గుర్తింపు**




తెలంగాణవీణ, హైదరాబాద్,
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ-ని మాయ చేసి నైట్ -టైంలో ఎంట్రీ- ఇచ్చినట్లు- పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.

జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్ళాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడాడ్డని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్క్‌లు, ఫైళు మాయం అయినట్లు- ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ- ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు- తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగలించా దన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు-, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

# వీ హబ్ తో గీతం అవగాహనా ఒప్పందం






తెలంగాణవీణ, పటాన్ చేరు ప్రతినిధి
తెలంగాణ ప్రభుత్వం మహిళా వ్యవస్థాపకుల కోసం నెలకొల్పిన వీ హబ్ (WE HUB) తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాయం ఒక అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ర్యాంప్ (RAMP – సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల పనితీరును పెంచి, వాటిని వేగవంతం చేయడం) చొరవను ఘనంగా ప్రారంభించిన సందర్భంగా ఈ అవగాహన కుదరడం విశేషం. ఈ సహకారం మహిళలు నడిపే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈలు) ముందుకు తీసుకెళ్లడంలో, ఈ ప్రాంతం అంతటా వారి వృద్ధిని వేగవంతం చేయడంలో ఒక కీలకమైన ముందడుగును సూచిస్తోంది మహిళా వ్యవస్థాపకులకు వారి వెంచర్లను వృద్ధి చేసుకోవడానికి అవసరమైన వనరులు, మార్గదర్శనం, అందుకు అనుగుణమైన వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రామ్ కింద ఈ భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాద్ యొక్క ఆవిష్కరణ, వ్యవస్థాపక కేంద్రమైన వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) దీనిని నిర్వహించనున్నది ఈ అవగాహనా ఒప్పందంపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కృతి గుప్తా, వీ హబ్ డైరెక్టర్ (సామాజిక ప్రభావం, వ్యవస్థాపకత) జాహిద్ అఖ్తర్ షేక్ లు సంతకాలు చేశారు. వీడీసీ డిప్యూటీ డైరెక్టర్ ఫక్రుద్దీన్ షేక్ ఈ కార్యక్రమాన్ని అమలు చేయడంలో కీలక కార్యాచరణ పోషించడమే గాక, వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలను పెంపొందించడంలో గీతం చురుకైన పాత్రను పునరుద్ఘాటిస్తారు ఈ కార్యక్రమంలో వీ హబ్ సీఈవో పి.సీత, వీడీసీ కోచ్ లు, ఈ-క్లబ్ సభ్యులు, అధ్యాపకులు, విభాగాధిపతులు, బీబీఏ విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు వీ హబ్, తెలంగాణ ప్రభుత్వంతో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం విద్య, వ్యవస్థాపకత, సహకారం ద్వారా సమ్మిళిత, వినూత్న, స్థిరమైన వృద్ధిని పెంపొందించడంలో గీతం నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

# మైనారిటీ మహిళ సోదరీమణులకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ: పి ఎ సి చైర్మన్ ఆరెక్పూడి గాంధీ



తెలంగాణవీణ, శేరి లింగంపల్లి ప్రతినిధి
ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా కార్యక్రమంలో భాగంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా ఉచితంగా 200 మంది మైనారిటీ మహిళ సోదరీమణులకు కుట్టు మిషన్ల ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్,నార్నె శ్రీనివాస రావు, శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి గార్ల తో కలిసి 200 మంది లబ్ధిదారులకు అందచేసిన పి ఏ సి చైర్మన్ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం రేవంతన్న భరోసా పథకం కింద మైనార్టీ సోదరీమణులకు ఉచితంగా 200 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమైన రోజు అని ,పేద మహిళ ల జీవితాలలో వెలుగులు నింపిన రోజు అని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించింది అని , మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణ కు చేదోడు వాదోడుగా ఉండదుకు ఎంతగానో ఉపయోగపడతాయి అని ,ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుటుంన్నాను అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మహిళల పక్షపాతి అని ,గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నారు .మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయి అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఏ జి ఎం పాసరి, షాజియా బేగం, నజియా బేగం మరియు మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవాలి

**-వ్యవసాయ కార్మికుల నిరసన**



**తెలంగాణ వీణ....**
గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కేంద్రం పిలుపుమేరకు మంగళవారం మండలంలోని తుంగపాడు గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు అందులో భాగంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుందని చెప్పారు దాని ఫలితంగా వ్యవసాయ కార్మికులకు, కూలీలకు ఉపాధి తగ్గుతుందన్నారు. ఈ పథకం కాపాడుకోవడం వల్ల గ్రామీణ పేదలకు ఎంతో ఉపాధి దొరుకుతుందని దీనికోసం బలమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద 365 రోజులు పని కల్పించాలని, రోజు కూలి కనీసం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో టెంట్, మంచినీరు, మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని కోరారు. కుటుంబంలో అందరికీ ఉపాధి పని కల్పించి ఆదుకోవాలని అన్నారు. పథకం నిర్వీర్యం కాకుండా బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రెట్లు పెంచాలన్నారు. భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ఉపాధి హామీ కూలీలు మద్దతు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటరెడ్డి, కందుకూరి రమేష్, శరబ్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**కమిషనర్ వెంకట గోపాల్**





**తెలంగాణ వీణ,మేడ్చల్:**
ప్రజా సమస్యల పరిష్కారం తోనే అభివృద్ధి సాధ్యమని తుంకుంట మునిసిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. తుంకుంట మునిసిపల్ ద్వారకాపూరి, సాయినగర్ కాలనీ, మహాలక్ష్మివెంచర్, శామీర్ పేట్ లోని ఫ్రెండ్స్ కాలనీలో మంగళవారం పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్డు, మౌలిక సదుపాయల కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను అదేశించారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఈ సునీత, పర్యావరణ ఇంజినియర్ రూప, సూపర్ వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవాది చెరువును కాపాడండి.

**చెన్నూర్ ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేత.**

**గ్రామ రైతులు, మత్స్య కారుల సంఘం.**



**తెలంగాణ వీణ,మంచిర్యాల జిల్లా...**
తరతరాలుగా గ్రామ వ్యవసాయ రంగానికి, మత్స కారులకు జీవనోపాధి గా ఉన్నటువంటి చెరువు గత కొన్ని సంవత్సరాల క్రితం సింగరేణి సంస్థకి చెందిన ఆర్ కే ఉపరితల గణిని ప్రారంభించడంతో ఉపరితల గణినుండి వెలువడిన (ఓబీ) మట్టి ఈ చెరువు పక్కనే పోయడం వలన వర్షాకాలంలో ఓబీ నుండి వరదగా వచ్చిచెరువులో పూడిక నిండి పోవడంతో చెరువు యొక్కలోతు సుమారుగా నాలుగు మీటర్లతో నిండి పోవడం వలన గతకొన్ని సంవత్సరాలుగా నీరుండకపోవడం తో చెరువు ఎండి బీటలు బారింది.వ్యవసాయానికి తగినన్ని నీరులేక, మత్స్య కారులు చెప పిల్లలు వేసిన తరువాత అవి పెరగకపోవడం వలన దీంతో గ్రామ రైతులు, మత్స్యకారులు ఎదుర్కుంటున్న తీవ్ర ఇబ్బందుల గూర్చి మత్స్యకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి స్వగృహంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు నూనె శ్రీనివాస్,పెద్దపల్లి ఉప్పలయ్యలు వినతి పత్రం ద్వారా పేర్కొన్న అంశాలను వివరించారు. సింగరేణి ఆర్కే ఉపరితల గని ఓబీ తోఈచెరువు మట్టితో నిండి నీరులేక నీటి విస్తీర్ణంతగ్గి పోవడంతో రైతులు రెండు పంటలను పండించలేక గతంలో గ్రామ రైతులు, మత్స్యకారుల సమక్షంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ లకి పలుమార్లు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.కానీ ఫలితం లేకుండా పోయింది.కనీసం ఇప్పుడైనా మా బాధలను గుర్తించి ఈ చెరువులోని పూడికను సకాలంలో తీపించగలరని, ఇదే చెరువును నమ్ముకొని జీవనోపాధి చేసుకుంటున్న మాకు, మాకుటుంబాలకు మీ ద్వారా న్యాయం జరుగుతుందని,చెరువును మళ్ళీ పూర్వ వైభవాన్ని తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సదానందం,రామ్మూర్తి పాల్గొన్నారు.


## ఓరుగల్లులో కాకతీయ 22వ మహారాజ్ కమల్ చంద్ర బంజ్ దేవ్ కాకతీయ పర్యటన





**తెలంగాణ వీణ,వరంగల్...**
కాకతీయ సామ్రాజ్య వారసుడు, 22వ రాజు కమల్ చంద్ర బంజ్ దేవ్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ , బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ భద్రకాళి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం పోచమ మైదానంలోని రాణి రుద్రమదేవి విగ్రహానికి పూలమాల వేశారు. తరువాత ఖిలా వరంగల్లోని శంభుని దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీలు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నరు

## జూన్ 1 నుంచి వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ పోటీలు



**తెలంగాణవీణ,హైదరాబాద్ :**
జూన్ 1వ తారీకు నుంచి వికారాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు కోసరాజు లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ బి ఏ వి డి ఉప్పలపాటి వి.ఎన్. బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు సబ్ జూనియర్, జూనియర్, మెన్, ఉమెన్, మాస్టర్ విభాగాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలు కొండాపూర్ లోని ఏ జోన్ బ్యాట్మెంటన్ అకాడమీ లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలు వికారాబాద్ జిల్లాకు సంబంధించిన బ్యాట్మింటన్ క్రీడాకారులకు మాత్రమేనని సూచించారు. ఇతర జిల్లా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అనర్హులన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు రిజిస్ట్రేషన్ మరియు జూన్ 1వ తేదీ స్పాట్ ఎంట్రీస్ చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం బ్యాట్ వెబ్ సైట్లు సంప్రదించాలన్నారు. ఈ పోటీలు కొండాపూర్ లోని ఏ జోన్ బ్యాట్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఇతర వివరాల కోసం మొబైల్ నెంబర్లు 76748 97777 లేదా 90000 05678 ను సంప్రదించాలని కోరారు.

## ఎల్.ఎన్.రెడ్డి పదవి విరమణ ఆత్మీయ సన్మానానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బిఎల్ఆర్



**తెలంగాణ వీణ,మిర్యాలగూడ...**
ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకునిగా పనిచేస్తున్న సిహెచ్.ఎల్ ఎన్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా గ్రంథాలయ పాఠకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అతనిని పూలమాలలు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేశారు. గత 31 సంవత్సరాలుగా వారు గ్రంథాలయానికి అందించిన సేవలకు కొనియాడారు ఆయన క్రమశిక్షణతో స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననాలను పొందారని అన్నారు. పదవి విరమణ అనేది అనివార్యమని ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందుతారని వారి జీవితాంతం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వారి బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేక్ చేసిన భూ కబ్జా ఆరోపణలు అవాస్తవం.

**బి ఆర్ ఎస్ నాయకులు.**



**తెలంగాణ వీణ, మంచిర్యాల జిల్లా...**
భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్న భూభారతి సదస్సు సభలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చేసిన భూ కబ్జా ఆరోపణలు అవాస్తవమని భీమారం టిఆర్ఎస్ నాయకులు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్ మాట్లాడుతూ ధరణి చట్టం పేరుతో ఒక్క బి ఆర్ ఎస్ నాయకుడు కూడా భూ కబ్జాలకు పాల్పడలేదని తెలిపారు. ఎమ్మెల్యే వివేక్ అనుచరులు అక్రమ ఇసుక, బియ్యం దందాకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని ఈ సందర్భంగా అన్నారు. అలా కాకుండా తెలంగాణ ను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని , మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను విమర్శించడం సూచించారు. ఈ కార్యక్రమంలో దాంపూర్ మాజీ సర్పంచ్ దాసరి మధునయ్య,మద్దికల్ మాజీ ఎంపీటీసీ అత్మూరి రాము, గోపాల్ ముదిరాజ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేక చట్టాలు తీసుకొస్తున్న సందర్భంగా ర్యాలీ నిర్వహించిన కార్మిక సంఘాలు

**-బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు**

**శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**తెలంగాణ వీణ..**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ లో కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల వ్యతిరేక నాలుగు చట్టాలు తీసుకురావడంతో, నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని షాపూర్ నగర్ నుండి రైతు బజార్ వరకు, బి ఆర్ టి యు, ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐ ఎన్ టి యు సి, హెచ్ ఎం ఎస్, టియు సిఐ, ఐఎఫ్ టియు, టి ఎన్ టి యు సి, ఏఐయు టి యుసి, ప్రతి ఒక్క యూనియన్ పార్టీలకు అతీతంగా కార్మికుల పట్ల ర్యాలీ నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అధ్యక్షులు కార్మికులు తదితరులు భారీ ఎత్తున కేంద్ర ప్రభుత్వం నికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసి కొత్త చట్టాలు తెస్తే దేశవ్యాప్తంగా భారీ ఎత్తున సమ్మె చేపడతామని కేంద్ర ప్రభుత్వానికి కార్మిక నాయకులు యూనియన్ లు హెచ్చరించడం జరిగింది..

# అల్లం ఆదర్శప్రాయుడు




**తెలంగాణ వీణ,కాకినాడ...** జేఎన్టీయూకే కాకినాడ యూనివర్సిటీ ప్రధమ వైస్ ఛాన్సర్ కీర్తిశేషులు అల్లం అప్పారావు మంచి ఆదర్శప్రాయుడని అల్లం అప్పారావు అభిమాన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,సెన్సార్ బోర్డు మాజీ సభ్యులు కాట్నం వెంకట రత్నాలు పేర్కొన్నారు.మే 20వ తేదీ కీర్తిశేషులు అల్లం అప్పారావు ద్వితీయ వర్ధంతి సందర్భముగా మాట్లాడుతూ, అల్లం అప్పారావు గొప్ప విద్యావేత్తని, కంప్యూటర్ విద్యలో గణనీయమైన జ్ఞానమును సంపాదించి,ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది శిష్యులను అభిమానులను, సంపాదించుకున్నారని,ప్రొఫెసర్ గా ఆంధ్రా యూనివర్సిటీ అభివృద్ధికి,ఫౌండర్ వైస్ ఛాన్సర్గ జవహర్లాల్ నెహ్రూ టెక్నికల్ యూనివర్సిటీ కాకినాడ ఏర్పాటు కు,యూనివర్సిటీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని శ్రీ వెంకట రత్నాలు అన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి యొక్క సేవలను, ఆయన జయంతి వర్ధంతిలను ప్రజలు మరచిపోకూడదని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆయనకు ఉన్న శిష్యులను అభిమానులను శ్రేయోభిలాషులను, బంధుమిత్రులను, రాజకీయ నాయకులను సంప్రదించి ఆయన కాంస్య విగ్రహాన్ని కాకినాడలో ఏర్పాటు చేయుటకు ప్రయత్నిస్తానని రత్నాలు అన్నారు.

# ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోహిర్ లింగారెడ్డి

**కార్మికుల సంక్షేమమే లక్ష్యం: డా.మురహరి బుద్దారం రాష్ట్ర అధ్యక్షులు**

**కార్మికుల హక్కులకై పోరాటం చేస్తా: కోహిర్ లింగారెడ్డి**



**తెలంగాణ వీణ,కూకట్ పల్లి:** కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ఐఎన్టియుసి ఫెడరేషన్ పని చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు డా.మురహరి బుద్దారం తెలిపారు.రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ ఆధ్వరంలో ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోహిర్ లింగారెడ్డిని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కార్మికుల సమస్యల పై నిరంతరం పోరాటం చేయాలనీ సూచించారు. ఐఎన్టియుసి ఫెడరేషన్ నాయకులూ కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి యోగక్షేమాలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సంస్థలలో,ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నకార్మికులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తమ దృష్టికి తీసుకొనిరావాలని కోరారు. ఫెడరేషన్ నూతన కమిటీలను రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన లింగారెడ్డిని ఆయన శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కార్మికుల హక్కులకై శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.తన పై నమ్మకంతో ఇంతటి గురుతర భాద్యతను అప్పగించిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు.ఐఎన్టియుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా.మురహరి బుద్దారం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుమన్ రాష్ట్ర కమిటీ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా ,రాష్ట్ర నాయకులూ పాల్గొన్నారు.

# ఐకెపి ఆధ్వర్యంలో జీలుగా విత్తనాల పంపిణీ



**తెలంగాణ వీణ,రాజన్న సిరిసిల్ల జిల్లా...** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లో ఐకెపి ఆధ్వర్యంలో జీలుగా విత్తనాలను మార్కెట్ కమిటీ చైర్మన్ సబేర బేగం, సెస్ డైరెక్టర్ కృష్ణ హరి, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించి సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి చైతన్య గ్రామైక్య సంఘం నిర్వాహకరాలు ఆడెపు శోభ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీను, మరియు కాంగ్రెస్ నాయకులు బండారి బాల్రెడ్డి, అంజయ్య గౌడ్, బుచ్చయ్య గౌడ్ చేన్ని బాబు, మరియు రైతులు పాల్గొన్నారు

# సామాజిక సేవారత్న అవార్డులను అందుకున్న మేరీ మాదిగ





**తెలంగాణ వీణ/తార్నాక:** ఎమ్మార్పిఎస్ వ్యస్థాపకురాలు, మాదిగ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, తెలంగాణ మహాజన మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు మేరీ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డా. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల కమిటీ 2025 ద్వారా సామాజిక సేవా రత్న అవార్డును అందుకున్నారు. ఈ మేరకు క్లాసిక్ గార్డెన్లో జరిగిన కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ చైర్మెన్ ఇటుక రాజు మేరీ మాదిగను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మేరీ మాధిగ ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో మాదిగ జాతి హక్కుల సాధన కోసం, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అలుపెరుగనీ పోరాటాలు చేసి, జైలు జీవితాన్ని సైతం అనుభవించింది. సేవారత్న, దళిత రత్న అవార్డు అందుకున్న వారిలో దేవనీ సుగుణ మాదిగ, కందుల ధనలక్ష్మీ, బాణాల లావణ్య, బొజ్జ ప్రణతి తదితరులున్నారు. ఈ అవార్డులు తమ బాధ్యతను మరింత పెంచాయని అవార్డు గ్రహీతలు పేర్కొన్నారు. డా. బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల ఆశయ సాధన కోసం నిరంతరం పాటుపడతామన్నారు. దళిత జాతి అభ్యున్నతికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ అవార్డులు అందజేసిన రాష్ట్ర ప్రభుత్వం. ఉత్సవ కమిటీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

**-ప్రజా ఆరోగ్యం పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

**-అగర్వాల్ కంటి హస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం**

**-ప్రారంభించిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు బిర్రు రాజు**



**తెలంగాణ వీణ,వర్ధన్నపేట...** అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా నిత్యం ప్రజా సేవలోనే ఉంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బిర్రు రాజు అన్నారు. మంగళవారం మండలంలోని నల్లబెల్లి గ్రామంలో డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో గ్రామ ప్రజలకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు తెచ్చుకున్న పాలన మార్పుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నదని అన్నారు.గత పాలనలో రాష్ట్రంను అధోగతి పాలు చేసినా ఆ సమస్యలన్ని ఒక్కోక్కటికి పరిష్కరిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తూ ప్రజా పాలన సాగుతున్నదని అన్నారు. ప్రతిపక్షాలు ఉన్ని కుట్రలు కుతంత్రాలు చేసి సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయాలని చూసినా ప్రజాక్షేత్రంలో ప్రజల మద్ధతు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంటుందని రాజు అన్నారు.చిత్త శుద్ధి కలిగిన ప్రతి పార్టీ కార్యకర్త ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తప్పికోట్టాలని రాజు స్థానిక పార్టీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు , నాయకులకు విజ్ఞప్తి చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాలను అందుకునేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉందని అన్నారు.గత పాలనలో భూ కబ్జాలతో చిన్నాబిన్నమైన వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎమ్మేల్యే నాగరాజు ఆధ్వర్యంలో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నదని అన్నారు. గత పదేళ్లలో నియోజకవర్గంలో ఏక్కడా కానరాని డబుల్ బెడ్ రూం ఇళ్లను అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పాలనలోనే ప్రజలకు ఇచ్చిన హామీ బీద ప్రజలకు నేటీ ఆధునిక సమాజంలో అన్ని సౌకర్యాలు ఉండేలా పక్కా ఇళ్లను నిర్మిస్తున్న విషయాన్ని రాజు గుర్తు చేశారు. అధే విధంగా ధరణి అనే దరిద్రంతో ఎంతో మంది సామాన్యులకు భూ సమస్యలను తెచ్చిపెట్టిన బీఆర్ఎస్ పాలన అంతం కాగానే భూ భారతితో శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని అన్నారు.మంగళవారం నల్లబెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షల శిబిరంలో గ్రామానికి చేందిన సుమారు 150 మంది ప్రజలు వినియోగించుకున్నట్లు రాజు తెలిపారు. వీరిలో 50 మందికి కంటి పరీక్షలు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరందరికి వారం రోజుల్లో కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ చేయించనున్నట్లు నిర్వాహకులు బిర్రు రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలోనల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిరగోని యాదగిరి, బిర్రు చంద్రయ్య బిర్రు భాస్కర్, వెంకన్న, సంపత్ రెడ్డి గుండేటి శివాజీ, బిర్రు సురేష్, బిర్రు రమేష్ ,పరశరాములు, లోహిత భాస్కర్, గోలి కుమారస్వామి, లోహిత ప్రభాకర్, కుమారస్వామి, బిర్రు అరుణ్, ఆరెల్లి నాగరాజు ,నూనె హరీష్,పురుగుజ వినీత్, తో పాటు అగర్వాల్ కంటి హస్పిటల్ డా. హరికృష్ణ, శైలేజ, మేనేజర్ నృతాగాని లక్ష్మీనారాయణ, మదాసీ రమేష్, సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి మొదలైన అనుబంధం ఇరవై ఏళ్లు గడిచినా చెదిరిపోలేదు!

**-ఎంతో దూరం నుంచి ఇక్కడికి వచ్చి సమయం కేటాయించినందుకు టీచర్స్ కి ప్రత్యేక ధన్యవాదలు తెలియజేసారు**

**-రంగారెడ్డి జిల్లాలో ఎక్కడ జరగని విధంగా 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**



**తెలంగాణ వీణ/షాద్ నగర్....** కాలం మారినా, రేంజి మార్చినా, జీవితాలు బిజీ అయినా... పాఠశాల జ్ఞాపకాలు మాత్రం మనసుల్లో పదిలంగా నిలిచే అమూల్య ఆస్తి. అదే అనుబంధం మరోసారి అద్భుతంగా అనుబంధాల ఉత్సవంగా నిలిచింది. షాబాద్ మండల పరిధిలోని నాగర్‌కుంట గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 సంవత్సరాల్లో ఏడవ తరగతిలో చదివిన పూర్వ విద్యార్థులు ఈ మధ్యే ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.చిన్ననాటి స్నేహాలు తిరిగి ప్రాణం పోసుకున్న ఈ సదస్సు -పాఠశాల ప్రాంగణంలో చిన్నా చితకా నవ్వులు, జ్ఞాపకాలతో, అనుభూతులతో, చర్చలతో కళకళలాడింది. పూర్వ విద్యార్థులు తమ తీపి జ్ఞాపకాలను పంచుకుంటూ, జీవిత ప్రయాణాల్లో పొందిన అనుభవాలను షేర్ చేసుకుంటూ - గాఢమైన అనుబంధాన్ని పునః స్థాపించుకున్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగడంలో భాగస్వాములైన తోటి విద్యార్థులు, గౌరవనీయులు అయిన ఉపాధ్యాయులు (టీచర్లు)అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ -"ఒకప్పుడు చీరాల బ్యాగుల్లో పుస్తకాలు పెట్టుకొని వచ్చిన మనం, నేడు జీవన యాత్రలో వివిధ రంగాల్లో ఉన్నా ఆ పాఠశాలే మన జీవితానికి బేస్ అయింది. మన గుణాత్మకతకు, ఆచరణాత్మకతకు మార్గదర్శిగా నిలిచింది" అన్నారు. ఈ సమ్మేళనం కేవలం పాత జ్ఞాపకాల కోసం కాదు, భవిష్యత్ తరాలకు మార్గం చూపించాలన్న ఆశయంతో కూడినది అని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను మరింత పెద్దదిగా నిర్వహించేందుకు కూడా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాయిత్రి, శిలారణి, విజయలక్ష్మి, కవిత, శిలాదేవి, శారద, అన్నపూర్ణ, జంగయ్య, రమేష్, శ్రీనివాస్, రాములు, రాజు, విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

# బిజినెస్

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 867 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!



**తెలంగాణవీణ, బిజినెస్**

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాల్లో ముగిసింది. మార్కెట్లు లాభాల్లో మొదలైనా.. ఆ తర్వాత మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరకు నష్టాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,116.17 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఈ క్రమంలోనే 30 షేర్ల బీఎస్ఇ సెన్సెక్స్ 82,250.42 పాయింట్ల గరిష్టానికి చేరింది. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు పతనమయ్యాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 81,153.70 పాయింట్ల కనిష్టాన్ని తాకింది. చివరకు 867.91పాయింట్లు పతనమై.. 81,191.51 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 261.55 పాయింట్లు తగ్గి 24,683.90 వద్ద ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 21 పైసలు తగ్గి 85.63 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో దాదాపు 1,398 షేర్లు లాభపడగా.. మరో 2,415 షేర్లు పతనమయ్యాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ 1.60శాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ ఆటో, క్యాపిటల్ గూడ్స్, ఎఫ్ఎంసీజీ, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, రియాలిటీ, ఐటీ, హెల్త్‌కేర్, పవర్, కన్స్యూమర్ డ్యూరబుల్ రంగాల సూచీలు అన్నీ నష్టపోయాయి. అత్యధికంగా ఆటో షేర్లు 2శాతానికిపైగా పతనమ్యాయి. నిఫ్టీలో నిఫ్టీ, ఓఎన్‌జీసీ, టాటాస్టీల్, హిందాల్కో, రెడ్డీస్ ల్యాబ్, ఇన్ఫోసిస్, భారత్ ఎలక్ట్రికల్ లాభపడ్డాయి. ఎక్స్‌టర్నల్, హీరో మోటోకార్ప్, బజాజ్ ఆటో, శ్రీరామ్ ఫైనాన్స్, మారుతి సుజుకీ, ఐచర్ మోటార్స్, సిప్లా, మహీంద్రా అండ్ మహీంద్రా, నెస్లే నష్టాల్లో ముగిశాయి.

## ఈ బుల్లి ఎస్‌యూవీలు భలే బాగున్నాయ్.. దాదాపు ఒకే ఫీచర్లతో రెండు కార్లు

**తెలంగాణవీణ, బిజినెస్**

ఫ్రెంచ్ కంపెనీ నుంచి విడుదలైన సిట్రోయన్ సీ3 కారును మన దేశ మార్కెట్ కు అనుగుణంగా తయారు చేశారు. దీన్ని ఇటీవల సీఎన్జీ పవర్ ట్రెయిన్ ఎంపికతో ఆధునీకరించారు. అయితే సీఎన్జీ కిట్లను డీలర్ స్థాయిలో ఇన్ స్టాల్ చేస్తారు. మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న మారుతీ బాలెనో, ఇతర ప్రీమియం హ్యాచ్ బ్యాక్ లకు సిట్రోయెన్ సీ3 పోటీగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టాటా పంచ్ తో ప్రధాన పోటీ ఉంటుంది. ఎందుకంటే ఇవి రెండింటినీ బేబీ ఎస్ యూవీలుగా భావించవచ్చు. స్టైల్, పవర్ ట్రెయిన్, ఇతర లక్షణాలలో ఒకే విధంగా కనిపిస్తాయి.

**ధర**

సిట్రోయెన్ సీ3 కారు రూ.6.23 లక్షల(ఎక్స్ షోరూమ్)కు అందుబాటులోకి వచ్చింది. అదనంగా మరో రూ.93 వేలు చెల్లించి సీఎన్జీ కిట్ ను ఏర్పాటు చేసుకోవచ్చు. 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్



కలిగిన లైవ్, ఫీల్, ఫీల్ (ఓ), ఫైన్ వేరియంట్ల కోసం ప్రత్యేకంగా ఈ కిట్లను తయారు చేశారు.

టాటా పంచ్ ఐసీఎన్జీ కారు ధర రూ.7.30 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.

**ప్రత్యేకతలు**

సిట్రోయెన్ సీ3 కారులో 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. దీనికి ఐదు స్పీడ్ గేర్ బాక్స్ జత చేశారు. ఇంజిన్ నుంచి రూ.81 బీహెచ్ పీ, 115 ఎన్ ఎం టార్కు విడుదల అవుతుంది. ఇక సీఎన్ జీ ఎంపికతో వాస్తవ అవుట్ పుట్ ను కంపెనీ తెలపలేదు. అయితే ఫ్యాక్టరీ పరీక్షించిన కిట్లు 28.1 కిలోమీటర్ల వరకూ మైలేజీ ఇస్తాయని చెబుతున్నారు.

టాటా పంచ్ లో 1.2 లీటర్ల మూడు సిలిండర్ల ఇంజిన్ ఏర్పాటు చేశారు. పెట్రోలుతో నడిచేటప్పుడు 84.82 బీహెచ్ పీ శక్తి, 113 ఎన్ఎం టార్కును ఉత్పత్తి చేస్తుంది. సీఎన్ జీలో వాడినప్పుడు అవుట్ పుట్ 72.39 బీహెచ్పీ, టార్క్ 103 ఎన్ఎంకి తగ్గుతుంది. 5 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, లేదా 5 స్పీడ్ ఏఎంటీకి ఇంజిన్ ను జత చేశారు. టాటా పంచ్ ప్యూర్ ఐసీఎన్ జీ సుమారు 26.99 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుంది.

## అందరికీ నచ్చే కొత్త స్కూటర్..

### ప్రత్యేకతలు, ధర వివరాలు ఇవే..!

**తెలంగాణవీణ, బిజినెస్**

మన దేశంలో అత్యధికంగా అమ్ముడయ్యే స్కూటర్లలో సుజుకి యాక్సెస్ ఒకటి. దీనిలో కొత్త ఎడిషన్ ను సుజుకి మోటార్ సైకిల్ ఇండియా విడుదల చేసింది. దీని ధరను రూ.1,01,900 (ఎక్స్ షోరూమ్)గా నిర్ణయించారు. 4.2 అంగుళాల కలర్ డీఎఫ్ టీ డిస్ ప్లేలో విజువల్స్ చాలా స్పష్టంగా కనిపిస్తాయి. పెర్ల్ మ్యాట్ ఆక్వా సిల్వర్ అనే కొత్త రంగులో దీన్ని తీసుకువచ్చారు. అలాగే ప్రస్తుతం ఉన్న మోటాలిక్ మ్యాట్ నంబర్ 2, మోటాలిక్ మ్యాట్ స్టెల్లార్ బ్లూ, పెర్ల్ గ్రేస్ వైట్, సాలిడ్ ఐస్ గ్రీన్ అనే రంగుల్లో కూడా అందుబాటులో ఉంది.కొత్త స్కూటర్ లో 124 సీసీ



సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఈ కంపెనీకి చెందిన అన్ని 125 మోడళ్లలోనూ దీన్నే వినియోగిస్తున్నారు. ఈ ఇంజిన్ నుంచి 6500 ఆర్పీఎం వద్ద 8.31 బీహెచ్ పీ శక్తి, 5000 ఆర్పీఎం వద్ద 10.2 ఎన్ ఎం గరిష్ట టార్కు విడుదల అవుతుంది. ఇంజిన్ ఫ్యూయల్ ఇంజెక్షన్, సీవీటి ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్, కిక్ – ఎలక్ట్రిక్ స్టార్టర్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఇతర ప్రత్యేకతల్లోకి వెళితే స్కూటర్ ముందు భాగంలో ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, వెనుక భాగంలో ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్ ఏర్పాటు చేశారు. వన్ పుష్ సెంట్రల్ లాక్ సిస్టమ్, ఎక్స్ టర్నల్ ఫ్యూయల్ ఫిల్లర్ క్యాప్ ఆకట్టుకుంటున్నాయి. సుజుకీ ఇంజిన్ కిల్ స్విచ్, యూఎస్ బీ పోర్టు, ముందు భాగంలో యుటిలిటీ పాకెట్లు, రెండు హుక్కులు, సీటు కింద రెండు హుక్కులు, స్టోరేజీ తదితర ఫీచర్లు ఆకట్టుకుంటున్నాయి.

## ఆర్సీబీ, సన్‌రైజర్స్ మ్యాచ్ వేదిక మార్పు.. కారణమిదే!

**తెలంగాణవీణ, క్రీడలు :**

ప్లే ఆఫ్స్ చేరిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కు పెద్ద షాక్. మే 23న చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ లక్నోకు తరలించింది. ఆతిథ్య రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆ రోజు సన్‌రైజర్స్ హైదరాబాద్ తో తలపడాల్సింది. అయితే.. వరుణుడి ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. దాంతో, బెంగళూరు అభిమానులు ఒకింత ఆందోళన చెందుతున్నారు. 'అయ్యో.. సొంతగడ్డపై తమ జట్టు ఆటను చూడాలేకపోతున్నా'మని వాపోతున్నారు. షెడ్యూల్ ప్రకారం మే 23న ఆర్సీబీ, ఆరెంజ్ ఆర్మీ జట్లు చిన్నస్వామిలో తలపడాల్సింది. ఇప్పటికే బెంగళూరు అభిమానులు టికెట్లు కొనుకున్నారు కూడా. అయితే.. ఐపీఎల్ పునరుద్ధరణ తర్వాత మే 17న జరిగాల్సిన తొలి మ్యాచ్ రద్దు అయిన విషయం తెలిసిందే. వర్షం కారణంగా టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను



సస్పెండ్ చేస్తున్నట్టు రిఫరీలు తెలిపారు. దాంతో, ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్ దిగాలుగా టోర్నీ నుంచి నిష్క్రమించింది.కాబట్టి.. లీగ్ దశలో మరొక మ్యాచ్ వర్షార్పణం కావొద్దనే ఉద్దేశంతో బీసీసీఐ లక్నోలోని అటల్ బిహార్ వాజ్‌పేయి మైదానంను ఎంపిక చేసింది. ఇప్పటికే ప్లే ఆఫ్స్ చేరుకున్న రజత్ పాటిదార్ బృందం.. విజయంతో నాకౌట్ పోరుకు వెళ్లాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు.. అభిషేక్ శర్మ(59) మెరుపులతో పంత్ సేనకు షాకిచ్చిన ఆరెంజ్ ఆర్మీ.. ఈసారి ఆర్సీబీకి చెక్ పెట్టాలని వ్యూహాలు పన్నుతోంది. .

## ఫైనల్ అహ్మదాబాద్‌లోనే.. నాకౌట్ మ్యాచ్‌లు ఎక్కడంటే..?

**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్ 18వ సీజన్ ఫైనల్ వేదికపై నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. కొత్త షెడ్యూల్ ప్రకారం జూన్ 3న జరగాల్సిన టైటిల్ పోరుకు ఈడెన్ గార్డెన్స్ ఆతిథ్యం ఇవ్వనుందనేవార్తలకు భారత క్రికెట్ నియంత్రణ మండలి చెక్ పెట్టింది. వరసగా సమావేశాల అనంతరం చివరకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలోనే ఫైనల్ ఆడించాలని తీర్మానించింది. ఈ విషయాన్ని మంగళవారం బీసీసీఐ అధికారికంగా వెల్లడించింది. దాంతో, ఇన్నిరోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు ఎండ్ కార్డ్ పడినట్టైంది.ఫైనల్ మ్యాచ్ వేదికపై స్పష్టతనిచ్చిన బీసీసీఐ.. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్ కోసం స్టేడియాలను ఎంపిక చేసింది. మే 29న నిర్వహించనున్న క్వాలిఫయర్ 1కు ముల్లనూర్ ఆతిథ్యం ఇవ్వనుంది. మే 30న ఎలిమినేటర్ మ్యాచ్‌ను ఛండీగఢ్‌లోని స్టేడియం వేదికగా ఆడిస్తామని



చెప్పింది. లక్షమంది సామర్థ్యం ఉన్న నరేంద్ర మోడీ స్టేడియంలో క్వాలిఫయర్ 2, ఫైనల్ జరుగనున్నాయి. దాంతో, గుజరాత్ టైటాన్స్ జట్టు టైటిల్ పోరుకు అర్హత సాధించాలని స్థానిక అభిమానులు కోరుకుంటున్నారు.

**సీన్ రివర్స్ అయ్యిందిలా..**

ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మే25న ఫైనల్ మ్యాచ్ ఈడెన్ గార్డెన్స్‌లో జరగాల్సింది. కానీ, 'ఆపరేషన్ సిందూర్' అనంతరం పరిస్థితులతో టోర్నీ వారం పాటు వాయిదా పడింది. దాంతో.. ఆగిపోయిన లీగ్ మ్యాచ్‌ల నిర్వహణతో పాటు ప్లే ఆఫ్స్, ఫైనల్ తేదీలు కూడా మారాయి. అయితే.. టైటిల్ పోరుకు అహ్మదాబాద్ వేదిక కానుందనే వార్తలు జోరుగా ప్రచారం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ మాజీ అధ్యక్షుడు గంగూలీ అవన్నీ ఊహగానాలే అని కొట్టిపారేశాడు.బోర్డుతో తమకు సత్సంబంధాలు ఉన్నాయని.. ఎలాగైనా ఒప్పించి తమ మైదానంలో ఫైనల్ జరిగేలా చూస్తామని దాదా అన్నాడు. కానీ, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ మంతనాలు ఫలించలేదు. దాంతో, ఇప్పటికే ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన కోల్‌కతాకు ఇది షాకింగ్ న్యూసే. ఎందుంటే.. ఆనవాయితీ ప్రకారం డిఫెండింగ్ ఛాంపియన్ సొంత మైదానంలో ఫైనల్ ఆడించాలి. కానీ.. భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు.. ఆ తర్వాతి పరిస్థితుల కారణంగా క్యాబ్ విజ్ఞప్తిని బీసీసీఐ తోసిపుచ్చింది

# స్పోర్ట్స్

## ఐపీఎల్‌లో 'ఎక్స్‌ట్రా' టైమ్ . ప్లే ఆఫ్స్ వేళ బీసీసీఐ కీలక నిర్ణయం



**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్ 18వ సీజన్ పునరుద్ధరణ తర్వాత నిబంధనలను సడలిస్తున్న బీసీసీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే తాత్కాలిక ఆటగాళ్లను తీసుకునేందుకు అనుమతిచ్చిన బోర్డు.. ప్లే ఆఫ్స్ నేపథ్యంలో తీపికబురు చెప్పింది. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయాన్ని పెంచుతున్నామని బీసీసీఐ తెలిపింది. ఇప్పటివరకూ ఉన్న అదనపు సమయాన్ని మరోగంటకు పొడిగించింది.అంటే.. ఇకపై ప్రతి మ్యాచ్‌కు 120 నిమిషాలు ఎక్స్ ట్రా టైమ్ వర్తిస్తుంది. మే 20 నుంచే ఈ నిబంధన అమల్లోకి వస్తుందని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. మ్యాచ్ వేళల పొడిగింపు విషయంలో క్లాజ్ 13.7.3 ప్రకారం ఈ మార్పులు చేసినట్టు స్పష్టం చేసింది. దాంతో, వర్షం కారణంగా టాస్ ఆలస్యమైనా ఈ రెండు గంటల అదనపు సమయం కలిసి వస్తుందని ఫ్రాంచైజీలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.'ఇంతకుముందు పరిస్థితులను బట్టి లీగ్ మ్యాచ్‌లకు గంట సమయం అదనంగా కేటాయించేవాళ్లం. ఇప్పుడు ప్లే ఆఫ్స్‌ను దృష్టిలో పెట్టుకొని మరో 60 నిమిషాల్ని చేరుస్తున్నాం. ఒకవేళ మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైనా ఈ 120 నిమిషాలు ఆట రద్దు కాకుండా చూసేందుకు ఉపయోగపడుతాయి. మే 17న ఆర్సీబీ, కోల్‌కతా మ్యాచ్ వర్షార్పణం అయింది. తదుపరి మ్యాచ్‌లకు వర్ష సూచన ఉన్నందున ఐపీఎల్ కార్యనిర్వాహక మండలి ఈ నిర్ణయం తీసుకున్నాం. మే 20 నుంచి ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది' అని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌తో ఎక్స్ ట్రా గంట అందుబాటులోకి వస్తుంది.

# లక్ అంటే ఈ అమ్మడిదే..

## ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ వెళ్లి హీరోయిన్ అయ్యింది..



తెలంగాణవీణ, సినిమా :
ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. అందంతోనూ ఈ చిన్నది కవ్వించింది. ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు.మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ క్రేజీ ఫోటోలను పంచుకుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన కొన్ని క్యూట్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు. ఈ బ్యూటీ అందాన్ని పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు.




# విడుదల తేదీ ప్రకటించిన ‘రానా నాయుడు’ సీజన్ 2

తెలంగాణవీణ, సినిమా :
టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ , రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ వెబ్ సిరీస్ రానా నాయుడు . అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలయ్యి మంచి రికార్డు వ్యూస్ సాధించిన విషయం తెలిసిందే.ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అయితే ఈ సిరీస్‌కు సీజన్ 2 రాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 టీజర్‌ను కూడా విడుదల చేసింది నెట్‌ఫ్లిక్స్. అయితే ఇప్పుడు తాజాగా విడుదల అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ వెబ్ సిరీస్‌ను జూన్ 13న నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. కొత్త సీజన్‌లో విలన్‌గా బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ నటించబోతుండగా.. కరణ్ అన్షుమన్ దర్శకత్వం వహిస్తున్నాడు.





# ఎన్టీఆర్ బర్త్‌డే స్పెషల్.. ‘వార్ 2’ టీజర్ విడుదల

తెలంగాణవీణ, సినిమా :
యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే ట్రీట్ లభించింది. ఆయన బాలీవుడ్ అరంగేట్రం చేస్తున్న భారీ చిత్రం ‘వార్ 2’ టీజర్ విడుదలైంది. బాలీవుడ్ దర్శకుడు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో హృతిక్ రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. టీజర్‌లో హృతిక్ రోషన్‌తో ఆయన తలపడే సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచేస్తున్నాయి. కైరా అద్వానీ కూడా ఈ చిత్రంలో ముఖ్య పాత్ర పోషిస్తోంది.
‘వార్’ చిత్రానికి ఇది సీక్వెల్ కావడంతో యాక్షన్ సన్నివేశాలు మరింత ఉత్కంఠభరితంగా ఉండబోతున్నాయని టీజర్ ద్వారా తెలుస్తోంది.‘ఆర్‌ఆర్‌ఆర్’తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎన్టీఆర్, ‘వార్ 2’తో బాలీవుడ్‌లో ఎలాంటి సంచలనం సృష్టిస్తారో చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 14, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# కుర్ర హీరోయిన్లకు చుక్కలు చూపిస్తున్న త్రిష..

తెలంగాణవీణ, సినిమా :
దక్షిణాది సినీరంగంలో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న హీరోయిన్ త్రిష. సైడ్ ఆర్టిస్టుగా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత అగ్ర కథానాయికగా మారింది ఈ అమ్మడు. అందం, అద్భుతమైన నటనతో సినీప్రియులను కట్టిపడేసింది ఈ ముద్దుగుమ్మ.దాదాపు రెండు దశాబ్దాలుగా వరుస హిట్స్ అందుకుంటూ ఇండస్ట్రీలో దూసుకుపోతుంది. ప్రస్తుతం త్రిష వయసు 42 సంవత్సరాలు. ఇప్పటికీ ఏమాత్రం తరగని అందం, చేతినిండా సినిమాలతో కుర్ర హీరోయిన్లకు చుక్కలు చూపిస్తుంది ఈ ముద్దుగుమ్మ.ఇటీవలే విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలతో హిట్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇప్పుడు థగ్ లైఫ్ చిత్రంతో అడియన్స్ ముందుకు రాబోతుంది. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈసినిమాతోపాటు మెగాస్టార్ చిరంజీవి సరసన విశ్వంభర చిత్రంలోనూ నటిస్తుంది. అంతేకాకుండా అటు తెలుగు, తమిళంలో మరిన్ని ఆఫర్స్ అందుకుంటూ కుర్రహీరోయిన్లకు గట్టిపోటీ ఇస్తుంది త్రిష.అంతేకాకుండా ఇప్పుడు ఒక్కో సినిమాకు ఏకంగా రూ.5 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటుంది. తాజాగా సోషల్ మీడియాలో త్రిష షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. 42 ఏళ్ల వయసులోనూ అద్భుతమైన అందంతో మెస్మరైజ్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.





# ఆ ఘడియ కోసం ఎదురుచూస్తున్నా..:

## తాప్సీ పన్ను

తెలంగాణవీణ, సినిమా :
బాలీవుడ్‌లో లేడీ ఓరియెంటెడ్ సినిమాల ద్వారా ఎక్కువ గుర్తింపు తెచ్చుకున్నారు ఢిల్లీ భామ తాప్సీ పన్ను. ప్రస్తుతం వరుస సినిమాలతో తెగ బిజీగా ఉన్నది ఈ అందాలభామ. ఆమె నటిస్తున్న వో లడ్కీ హై కహా, గాంధారి సినిమాలు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయి. రీసెంట్‌గా తాప్సీ డైరీలోకి మరో ఆసక్తికరమైన సినిమా వచ్చి చేరింది. ఆ వివరాల్లోకెళ్తే.. 2018లో ఆమె నటించిన సూపర్‌హిట్ కోర్ట్ డ్రామా ‘ముల్క్’. ఆ సినిమా సీక్వెల్‌గా ‘ముల్క్ 2’ రానున్నట్టు తాప్సీ స్వయంగా తెలిపింది.ఈ విషయం గురించి ఆమె మాట్లాడుతూ ‘నా మనసుకు దగ్గరైన పాత్ర ‘ముల్క్’లో చేశాను. పాకిస్తాన్ ఉగ్రవాదం వల్ల ఓ భారతీయ ఇస్లాం కుటుంబం ఎదుర్కొన్న అవమానాల్నీ, బాధల్నీ కళ్లకు కట్టింది ‘ముల్క్’. ఇప్పుడు ఫస్ట్‌పార్ట్‌ని మించేలా ‘ముల్క్ 2’ కథ రాసుకున్నారు డైరెక్టర్ అనుభవ్ సిన్హా. ఐడెండిటీ, విశ్వాసం, పౌరహక్కుల నేపథ్యంలో సాగే అద్భుతమైన కథగా ఈ సీక్వెల్ సాగుతుంది. సెట్స్‌కి ఎప్పుడెప్పుడు వెళ్తానా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.’ అని తెలిపారు తాప్సీ పన్ను.


Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written